క్లుప్తంగా

కౌడిపల్లి తైబజార్ రూ. 6.10లక్షలకు వేలం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని తైబజార్ రూ. 6.10లక్షలకు వేలం అయినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. శనివారం కౌడిపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వేలంపాటను నిర్వహించారు. గ్రామానికి చెందిన సుభాష్‌గౌడ్ వేలంలో తైబజార్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్లఁ, కారోబార్ ఎల్లం, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీక్షల్లో శ్రీరాం యువసేన



రిలే దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు, శ్రీరాం యువసేన సభ్యులు

నర్సాపూర్: డంప్‌యార్డుకు వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలో శనివారం పట్టణానికి చెందిన శ్రీరాం యువసేన సభ్యులు పాల్గొన్నారు. దీక్షలు 32వ రోజుకు చేరాయి. దీక్షలో జేఏసీ నాయకుడు రాజేందర్, యువసేన సభ్యులు వినయ్, రాం, నితీష్, క్రాంతి, దుర్గాప్రసాద్, నవీన్, అజిత్, సందీప్, శ్రీను, ఆనంద్,రాణా, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. నర్సాపూర్‌ను కలుషితమయం చేసే డంప్‌యార్డును ప్యారానగర్‌లో ఏర్పాటు చేయొద్దని డిమాండు చేశారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీనృసింహ స్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న కాలనీవాసులు

నర్సాపూర్: పట్టణంలోని ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్‌రాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీనృసింహస్వామి కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రమేశ్‌యాదవ్‌తో పాటు మాజీ వార్డు సభ్యురాలు బోడ పద్మ, కాలనీ నాయకులు నర్సింలు, శంకర్, వంశీ, సాయి, శ్రీకాంత్, ప్రవీణ్, రమేశ్, వెంకట్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు



శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం ప్రతినిధులు

నర్సాపూర్: శాలివాహన చక్రవర్తి జయంతిని శనివారం పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రతినిధులు సురేశ్, గణేశ్, నగేశ్, రమేశ్, లక్ష్మణ్, చెన్నయ్య, రాజు, రాజు, జ్ఞానేశ్వర్, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

నో హెల్మెట్ -నో ఏంట్రీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తేనే తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోకి అనుమతిస్తామని లేదంటే వెనక్కు తిరిగి పంపిస్తామని తహసీల్దార్ మన్నన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సముదాయం ప్రధాన గేట్ వద్ద నో హెల్మెట్-నో ఏంట్రీ హెచ్చరిక పోస్టర్ ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయకు వచ్చే దిచక్ర వాహనదారులు ఇక ముందు హెల్మెట్ ధరించి రావాలని కోరారు. హెల్మెంట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులను కార్యాలయ సముదాయంలోకి అనుమంతించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దామోదర్, ఎస్ఐ నారాయణగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మట్టి కుండలకు ఆదరణ కరువు

గిరాకీ లేక ఆందోళనలో వ్యాపారులు



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మట్టి కుండలు

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు చల్లని నీళ్లతో పాటు శీతల పానియాలు సేవిస్తూ దాహం తీర్చుకుంటున్నారు. ఫ్రిజ్‌లు కొనే ఆర్థిక పరిస్థితిలేని పేద ప్రజలు మట్టి కుండలు కొనుగోలు చేసి వాటిలోని చల్లని నీటితో వేసవి దాహాన్ని తీర్చుకుంటారు. గతంలో వేసవికాలం వచ్చిందంటే మట్టి కుండలకు, నల్లా ఉన్న కుండలకు అధికంగా డిమాండ్ ఉండేది. ప్రస్తుతం మట్టి కుండలకు ఆదరణ తగ్గింది. మార్కెట్‌లో ప్లాస్టిక్ కూల్ వాటర్ క్యాన్‌లు రావడంతో ప్రస్తుతం మట్టి కుండల కొనే వారు లేకుండా పోయారు. గిరాకీలేక వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్లాస్టిక్ కూల్ క్యాన్‌లే కారణం

మార్కెట్‌లో రంగు రంగుల డిజైన్లతో కూడిన కూల్ వాటర్ క్యాన్‌లు రావడంతో ప్రజలంతా వాటివైపు మొగ్గు చూపుతున్నారు. వీధి వ్యాపారులు ఇళ్ల వద్దకు వచ్చి ప్లాస్టిక్ కూల్ క్యాన్‌లు అమ్ముతున్నారు. దీంతో మట్టి కుండలకు ఆదరణ తగ్గిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 లీటర్ల కుండలు రూ.300లు కాగా 20 లీటర్ల కుండలు రూ.500లకు విక్రయిస్తున్నారు. కాని ప్లాస్టిక్ కూల్ వాటర్ క్యాన్‌లు రూ.800ల నుంచి రూ.1600ల వరకు విక్రయిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు ప్లాస్టిక్ క్యాన్‌లనే కొనుగోలు చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రచారాలను పట్టించుకోని ప్రజలు

ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వ్యాధులు వస్తాయని, వాటి వాడకం తగ్గించాలని ఓవైపు ప్రభుత్వం, మరోవైపు వైద్యులు పదే పదే చెబుతున్నారు. అయినప్పటికీ ప్రజలు మాత్రం ప్లాస్టిక్ క్యాన్‌ల వైపే మొగ్గు చూపుతున్నారు. అతి తక్కువ ఖర్చుతో ఎంతో ఆరోగ్యాన్నిచ్చే మట్టి కుండలను కాకుండా ఖరీదైన ప్లాస్టిక్ క్యాన్‌లే కొనుగోలు చేస్తున్నారు.

రెండేళ్ల నుంచి వ్యాపారమే లేదు



30 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నా.. రూ.50వేలు పెట్టి నిర్మల్ జిల్లా నుంచి నాణ్యమైన కుండలు ఏరి కోరి తీసుకొస్తాం. సైజు బట్టి ఒక్కొటి రూ.200 నుంచి రూ.500ల వరకు ధర ఉంటుంది. గత సీజన్‌లో రూ.లక్షకు పైగా వ్యాపారం జరిగేది. గత రెండేళ్ల నుంచి వ్యాపారమే లేదు. ప్రజలు ఎక్కువగా ప్లాస్టిక్ కూల్ క్యాన్‌లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో వ్యాపారం పూర్తిగా పడిపోయింది. మట్టి కుండలతోనే ఆరోగ్యంగా ఉంటాం.

– సాల్మాన్‌రాజ్, వ్యాపారి, మెదక్

గాలి వానతో నేలకొరిగిన మొక్కజొన్న



రాంపూర్‌లో గాలివాన బీభత్సానికి నేలవాలిన పాయి అనే రైతుకు చెందిన మొక్కజొన్న

చేగుంట(తూప్రాన్): మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన గాలివానతో పలువురి రైతులకు చెందిన మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. కొద్దిరోజుల్లో చేతికొచ్చే పంట గాలివానతో నేలవాలడంతో పది మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి, రైతులకు పరిహారం అందించాలని కోరారు.

నిర్మాణ పనులు నిలిపివేత

శివ్వంపేట(నర్సాపూర్): నక్షబాటను ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న వారిపై వచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లు తహసీల్దార్ కమలాద్రి తెలిపారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ పంచాయతీ పరిధిలోని నక్షబాట స్థలంలో పలువురు వ్యక్తులు ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న విషయం పై సర్వే నిర్వహించగా, కొంతభాగం నక్షబాటలోకి వచ్చిందని అందువల్ల నిర్మాణ పనులు నిలిపివేయించినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ కట్టడాలు చేస్తే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

24న తైబజార్ వేలంపాట

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని తైబజార్ వేలంపాట ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు తైబజార్ నిర్వహణ కోసం వేలంపాటలో పాల్గొనే వారు రూ.25 వేలు డిపాజిట్ చేయాలన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

మనోహరాబాద్(తూప్రాన్): చేసిన పనికి వేతనం కోసం పోరాడుతుంటే అరెస్టులు చేయడం సరికాదని పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చలో హైదరాబాద్‌కు కార్యక్రమం చేపట్టగా కార్మికులను అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వ్యర్థాల కాల్చివేతతో దుర్వాసన



మంటలు ఆర్పివేయిస్తున్న పోలీసులు

శివ్వంపేట(నర్సాపూర్): నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలోని వ్యర్థాలను కాల్చివేయడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి, దుర్వాసన వచ్చింది. ఈ సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని దొంతి పంచాయతీ పరిధి తూప్రాన్ – నర్సాపూర్ హైవేకు ఆనుకొని ఉన్న దేవి పాస్ట వర్క్స్ పరిశ్రమలో శనివారం సాయంత్రం సిబ్బంది వ్యర్థాలను కాల్చివేయడంతో ఎగిసిపడిన మంటలు, దుర్వాసన పొగతో గ్రామస్తులు, రోడ్డుపై నుంచి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికులు పరిశ్రమలో తగులబెట్టిన వ్యర్థాలు గురించి తెలుసుకునేందుకు పరిశ్రమలోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సిబ్బందిని కోరగా, నిరాకరించడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి పరిశ్రమలోని మంటలను ఆర్పివేయించారు. ఈ పరిశ్రమతో నిత్యం వాయు, శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పరిశ్రమ, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ.. మంద సురేశ్ సంబంధించిన రూ.60 వేల చెక్కును ఆయన తండ్రి పత్యంకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మోహన్‌నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రానికి చెందిన ఝాన్సీకి రూ. 34 వేలు, అభిలాష్‌రెడ్డికి రూ 50 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పీఎసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో శంకర్, నవీన్, కృష్ణారెడ్డి, సన్నీ, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



మనోహరాబాద్‌లో చెక్కులను అందిస్తున్న పీఎసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా

చాకరిమెట్లలో భక్తుల పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల అరణ్యంలో కొలువైన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, మాన్యసూక్తపారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులు సత్యనారాయణ స్వామి మండపంలో సామూహిక వత్రాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీశర్మ, శ్రీవాత్సవ్‌శర్మ పాల్గొన్నారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి



నస్కల్‌లో నీటి పొదుపుపై నిర్వహిస్తున్న ర్యాలీ



రామాయంపేటలో ..

చేగుంట(తూప్రాన్): సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాంపూర్ గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి కల్యాణి మాట్లాడుతూ.. నీటి వనరులను బట్టి వ్యవసాయం చేసుకుంటే భూగర్భ జలాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. రైతులు నీటి వృథా తగ్గించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, ఇంజనీర్, మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయులు విజయేందర్‌రెడ్డి, సంధ్యారాణి, సెహగల్ సిబ్బంది సాయికిషోర్, ఆదిలక్ష్మి, చంద్రకాంత్, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా బాలవికాస సూపర్‌వైజర్ పరశురాం మాట్లాడుతూ.. నీరు కలుషితం కాకుండా నీటి స్వచ్ఛతను పెంచాలని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు హెచ్‌ఎం దుర్గయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, లలిత, సురేందర్, జోనల్ డైరెక్టర్ తిరుపతి గౌడ్, ఎల్లం యాదవ్, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వసతిలో భూగర్భ జలాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం భూగర్భ జల శాఖ, క్రాట్ ఎన్‌టీఓ సంయుక్తంగా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా భూగర్భ జల శాఖ అధికారి సతీష్ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులు, మండల వ్యవసాయధికారి, వసతి గృహ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

ఘన-ద్రవ వ్యర్థాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో చెత్త సేకరణ, ఘన-ద్రవ వ్యర్థాలపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడబ్ల్యూ వర్కర్లకు శనివారం మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్త సేకరణలో భాగంగా ఘన-ద్రవ వ్యర్థ పదార్థాలను వేరుగా చేయాలని, వాటిని పారబోసేటప్పుడు ప్యాకింగ్ చేయాలని సూచించారు. అంతే కాకుండా గృహస్తులకు చెత్త పారబోతపై వివరించాలన్నారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుగా చేసి రీ సైక్లింగ్‌కు పంపాలన్నారు. కానీ వాటిని కాల్చొద్దన్నారు. దీంతో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో ఐటీసీ వాష్ సంస్థ ప్రతినిధి బాలకృష్ణ, ఏపీఓ ఆదినారాయణ, జనార్దన్, మల్లేశ్, మహేశ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

నర్సాపూర్ రూరల్: వరి పంటకు నీటి తడులను పొదుపుగా వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక రైతులకు సూచించారు. శనివారం మండలంలోని చిప్పల్‌తుర్తి తదితర గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోరుబావులను నమ్ముకొని రైతులు ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, ప్రస్తుతం బోరు బావుల్లో నీరు అరుగంటి పోవడంతో నీటి సమస్య జటిలంగా మారిందని దీంతో పంటలు ఎండుతున్నాయని తెలిపారు. అవసరం మేరకే తడులు పెడుతూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలను రక్షించుకోవాలని తెలిపారు.



వరి పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

మొక్కలు నాటి సంరక్షిస్తాం

నర్సాపూర్ రూరల్: మొక్కలు నాటి సంరక్షిస్తామని మండలంలోని తుజాల్‌పూర్ గ్రామ మహిళా సంఘం సభ్యులు తెలిపారు. శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు ఆదేశాలతో ఐకేపీ ఎపీఎం గౌరీశంకర్ ఆధ్వర్యంలో తుజాల్ మహిళా సంఘం సభ్యులు నా మొక్క నా బాధ్యత – అమ్మ పేరు మీద మొక్క అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను మూడేళ్ల పాటు సంరక్షించి గ్రామానికి అంకితం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



తుజాల్‌పూర్‌లో మొక్కలు నాటుతున్న మహిళా సంఘం సభ్యులు

వర్షంతో దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఆకాల వర్షంతో దెబ్బతిన్న ఇళ్లను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. శనివారం సూరారం గ్రామంలోని నవనీత, శ్రీనివాస్ తదితర ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సాయం అందించడంతో పాటు సొంతగా రేకులు ఇప్పించనున్నట్లు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, సూరారం గ్రామ నాయకులు పవన్, కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నారు.

భారీ వర్షం.. తీరని నష్టం

వెల్దుర్తి(తూప్రాన్): అకాల వర్షం తాకిడికి బండపోసాన్‌పల్లిలో ఒకటి, శెట్టిపల్లి కలాన్‌లో నాలుగు, దామరంచలో ఒకటి చొప్పున సుమారు ఆరు ఇళ్లు ధ్వంసమైనట్లు గిర్దావర్ నర్సింగ్ యాదవ్ అన్నారు. శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాల వద్ద నష్ట తీవ్రత అంచనా వేశారు. అదే విధంగా శెట్టిపల్లి, రామాయిపల్లి, ఉప్పులింగాపూర్, ఏదులపల్లి గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి సరఫరా నిలిచిపోవడంతో సంబంధిత అధికారులు శనివారం ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



వెల్దుర్తి(తూప్రాన్): బండపోసాన్‌పల్లిలో వివరాలు సేకరిస్తున్న గిర్దావర్ నర్సింగ్‌యాదవ్

చిన్నశంకరంపేట(మెదక్): ఆకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను మెదక్ ఏడీఏ విజయ నిర్మల, ఏఈఓ లక్ష్మీప్రవీణ్ పరిశీలించారు. మండలంలోని చందాపూర్, జంగరాయి గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. ఏఈఓ నాగేంద్ర ఉన్నారు.

నష్టంపై అంచనా ప్రభుత్వానికి నివేదిస్తాం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం గాలి దుమారంతో కూడిన వర్షంతో నష్టపోయిన ఆస్తిని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తహసీల్దార్ శనివారం అన్నారు. తద్వారా బాధితులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఈ మేరకు నష్టాన్ని అంచనా వేసేందుకు ఆర్ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏడుపాయలు టీ. జంక్షన్ సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించడంతో పాటు బాధితులు ఎంత నష్టపోయారన్న విషయమై వారి నుంచి వివరాలు సేకరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రాంతాన్ని సందర్శించారు.



చిన్నశంకరంపేట(మెదక్): బాధితులను పరామర్శిస్తున్న మైనంపల్లి హన్మంతరావు



చిన్నశంకరంపేట(మెదక్): చందాపూర్‌లో..

సంక్షిప్త వార్తలు

◆ ఆలయ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో జరుగుతున్న గంగమ్మ దేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండల, నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

◆ నార్సింగి తైబజార్ వేలం రూ.4.75 వేలు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి గ్రామ పంచాయతీ తైబజార్ వేలం పాట శనివారం నిర్వహించగా రూ.4.75 వేలకు దక్కించుకున్నారు. నార్సింగి గ్రామ ప్రత్యేక అధికారి ఆనంద్, ఈఓ నాగభూషణం అధ్వర్యంలో తైబజార్ వేల పాట నిర్వహించారు. అత్యధికంగా రూ.4లక్షల75 వేల పాట పాడి గ్రామానికి చెందిన సత్యనారాయణ తైబజార్‌ను దక్కించుకున్నారు.

◆ మూసేసిన ఆలయంలో పూజలు

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండలం మంభోజిపల్లి ఎన్‌డీఎస్‌ఎల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్మించిన రామాలయం నిర్మించారు. దీంతో ఫ్యాక్టరీ మూతపడిన నాటి నుంచి ఆ ఆలయాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో అలాగే మూలనపడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి గ్రామ కమిటీకి ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మంభోజిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కొర్విపల్లి గ్రామంలో రూ.25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ కార్యదర్శి సమత, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రామ్‌చంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జనార్దన్, ఉదయ్‌కుమార్, మైపాల్, రాములు శేఖర్ పాల్గొన్నారు.

◆ విద్యార్థులకు హెడ్‌ఫోన్‌ల అందజేత

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శనివారం ఇన్నింగ్స్ 2 టీం సంస్థ ప్రతినధులు విద్యార్థులకు హెడ్ ఫోన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ మాట్లాడుతూ.. ఆర్థమెటిక్ స్కిల్ కార్యక్రమంలో భాగంగా 14 మోడల్ పాఠశాలలను ఇన్నింగ్స్ 2 సంస్థ ప్రతినిధులు పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నట్లు తెలిపారు. సంస్థ తరపున గణితంను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేందుకు యాప్‌ను తయారు చేసి విద్యార్థులు పాఠాలు వినేందుకు విద్యార్థులకు హెడ్‌ఫోన్‌లు, మైక్రో ఫోన్‌లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నింగ్స్2 సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ బీఆర్‌ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్ట్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజారు రంజిత్ గౌడ్‌ను శనివారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు లేకున్న కాంగ్రెస్ ప్రభుత్వ అనవసరంగా బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.

◆ శివ్వంపేటలో ఇఫ్తార్ విందు



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో ముస్లింలకు కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గుప్తా శనివారం సాయత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. శివ్వంపేట, గూడూర్ గ్రామాలకు చెందిన ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేశ్, ప్రభులింగంగౌడ్, మల్లేశ్, వెంకటేష్, శ్రీనివాస్, నారాయణ, తదితరులు ఉన్నారు.

◆ ధరణి అంశాలపై ఆర్డీఓ సూచనలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ధరణికి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. భూములకు సంబంధించిన ఎలాంటి వివాదాలకు తావు లేని వాటిని మాత్రమే పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ నారాయణ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.